# దేవుడిచ్చిన జీతం!!

* శ్రీ వేముల ప్రభాకరుడు. *



బంగళా ముందు పూలతీగ బరువుగా తలవాల్చింది. విరగబూసిన పూలు ఊపిరాడక ఇబ్బంది పడుతున్నాయి. వాటిని వాడుకనే దిక్కులేక క్రింద కుప్పగా రాలి ఉన్నాయి. ఊడిచేవాడు ఇబ్బంది పడి ఆ కుప్ప ప్రక్కమందే చీపురాడిస్తున్నాడు. పాపం ఆ అంకంత కొంపకు వాడొక్కడే సేవకుడు. యజమానిని ఇటు ఇంటిని చూసుకోవాల్సిన బాధ్యతంతా వానిదే.

అప్పుడే కాంపౌండ్ లోనికి దూసుకువచ్చిన ఓ కారు వాన్ని హడలెత్తించింది. క్రొద్దిలో వాన్ని గ్రుద్దు కునేది. డోర్ తీసుకుని అందులో నుండి ఓ ఖరీదైన మనిషి దిగాడు. అందులో నుండే మరో సుందరి ఆయన వెనకే వానిటీ బ్యాగ్ విలాసంగా తిప్పుతూ దిగింది.

వాళ్ళ వైపే చూస్తున్న సేవకుడు 'బాబుగారూ గోంతైతే సచ్చిపోయేటోన్ని' అన్నాడు.

'బ్రతికున్నందుకు సంతోషిస్తూ ఆ కారులో ఓ డబ్బా ఉంది పట్రా' అంటూ రమణ బాబు అంటే ఆ ఇంటి యజమాని ఆ సుందరితో గబగబా పైకి వెళ్ళిపోయాడు.

ప్రొద్దునే ఓ ప్రమాదం తప్పినందుకు మనసులోనేయిస్తే తుకాలమీద తయారవుతుంది! అన్నాడు కళ్లు తుడుచుకుంటూ.

ఇది మరీ బాగుందిరా? ప్రభుత్వానికి రాని బడికి స్థలం యిప్పించమంటే బాగుంటుంది కాని మనమే తయారు చేయాలంటే ఎలా కుదురుతుంది?

స్థలానికేం నాన్నా? మనకి కావలసినంత వుంది, మేడ కట్టించడానికి కొన్నారుగా?

అందులో బడికి సరిపోయినంత యిప్పించండి. ఇది చూసి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుంటుంది, మనకి పేరు వస్తుంది.

చిన్నవాడైనా వాడి దూరపు ఆలోచనకి విస్తుపోయారు. వాడన్నదీ నిజమే. ఇందులో ఏం తప్పులేదు. తుదకు ఏదో నిశ్చయానికి వచ్చినట్లు......

సరే చూద్దాలే!...అన్నారు.

(సశేషం)

భగవంతునికి దణ్ణం పెట్టుకుని కారు దగ్గరికి నడిచాడు సేవకుడు. అందులో నుండి గుప్పుమని వాసన వస్తుంది.

'రామ! రామ' సరీగ తెల్లార నన్నా లేదు ఇప్పుడే ఇద్దెచ్చుకున్నాడు అనుకుంటూ ఓ అట్టడబ్బా సెత్తుకున్నాడు. డబ్బంతా పదునుగా ఉంది. లోపలేదో సీస పగిలి గారుతున్నట్టుంది. అది వాడి నెత్తిని తడిపి చెంపల పైకి ముక్కుపైకి వస్తుంది. ఒక చేత్తో డబ్బాను పట్టుకుని రెండవ చేతుతో నోట్లో ఎక్కడ పడతాయోనని ఆ బొట్లను తుడుచుకుంటూ పైకి వెళ్ళాడు.

అది అమృతమురా నాలుకతో అద్దుకోకుండా తుడి చేసుకుంటున్నావేం? అన్నాడు రమణబాబు నవ్వుకుంటూ.

'యేమమృతమో బాబు 'అం వాడు పంచెతో నెత్తి మొగము తుడుచుకుంటూ వారికి గ్లాసులు అవి సర్ది క్రిందికి దిగాడు.

ద్వారంవద్ద యెవరో వచ్చాడున్నట్టు కనిపించింది, బయటికి నడిచి చూచాడు. దోవతీ లాల్చీ పై పంచే ధరించిన ఓ నడివయసు పెద్దమనిషి చేతిలో సంచి పట్టుకుని కాంపౌండ్ లోనికి వెళ్ళనా? వద్దా? అని సంశయిస్తున్నట్లు చూస్తున్నాడు. వీన్ని చూస్తూనే 'సుబ్బులూ' అన్నాడు.

'దండం బాబూ ఇక్కడున్నారేం? లోపలికి రండీ'

'బాబుగారున్నారా?'

:లేకేం'

'అయితే మెల్లిగా మాటాడు'

'ఆరు బంగళా మీదున్నారుగానీ ఎందుకండీ గట్టంటున్నారు'

'నన్ను చూస్తేనే మండిపడుతాడు గానీ యేం చేస్తున్నార్రా మీద'

'తాగుతున్నాడు' అని బాధగా అన్నాడు సుబ్బులు.

'ఇంకా మరిచి పోలేదా?'

'ఇప్పుడింకెక్కుయింది బాబూ'

'యేడాదినాడు అమ్మగార్ని బెదరించి తెచ్చుకున్న అతుతూపాయలు ఇంకా ఉన్నాయా?'

'అవి యెన్నడో అయిపోయాయి.'

'మరి తాగడాని కింకెక్కడినుండి వస్తున్నాయి' శాస్త్రి కుతూహలంగా అడిగాడు.

'గారమ్మిండు'

'యే కారు'

'ఇంకా యే కారు అమ్మాయిగారికి కట్నంగా ఇచ్చుటానికి కొన్నది.'

అది 'కంపెనిలోనే ఉంది ఇంకా రాలేదని చెప్పం పాడుగా'

'అచ్చుడూ పోవుడూ అన్నీ అయిపోయినయి'

'లోపలో కారున్నట్టుంది గదరా?'

'అయ్యో అది బాబుగోరిది కాదు ఇంకోరిది'

'నీకు ఖచ్చితంగా తెలుసా?'

'నిన్న నాముందర్నే ఓ జమీందారు బాబు దగ్గరినుంచి రేబ్బంపుకనని తీసుకున్నాడు.'

అమ్మగారనుకున్నంత పనైంది. కారు పోయింది. నేను వచ్చిన పని సున్నా అయింది.

'మీరందుకే అచ్చినారా యేంటి'

Tel : "FRACTIONAL" Phone: 24909

- SIMPLE CONSTRUCTION
- RELIABLE OPERATION
- SILENT RUNNING

S K M-Single Phase Motors.

S K P-Self Priming Centripetal Pumps

SKM/S K P unit Electric Pump Sets

EACH UNIT IS THOROUGHLY TESTED BEFORE DESPATCH.

FOR DETAILS

PLEASE CONTACT MANUFACTURERS :

SREE KRISHNA FOUNDRY

PAPANAIKENPALAYAM

COIMBATORE-18.

'ప్రత్యేకంగా అమ్మగారు తోలించార్రా. అన్నట్టూ ఏవో నవ్వులు వినిపిస్తున్నాయి ఇంకా మీ కెవరైనా ఉన్నార్రా?'

వాడు తడుముకుంటూ 'ఉన్నారండీ' అన్నాడు.

'ఆడవాళ్ళా...?'

'ఆ'

'రామ రామ అదెప్పట్నుంచిరా'

'తాగుడు సురయిన్నుంచి'

'అమ్మగారికి చెబితే యెంత బాధపడుతుందో! వెళ తావ్రా అన్నాడు శాస్త్రి'

'బాబుగారూ అప్పుడే యెళతారా?'

'యేం చేయమన్నావురా ఇక్కడుండి, వచ్చిన పని అయిపోయాక'

'నన్నిక్కడనుంచి తీస్కపోయే యేర్పాటు సెయ్యండి బాబూ సత్తున్నా'

'పట్నంలో ఉండి బోలెడు డబ్బు పాడు చేస్తున్నాడు సేవకులందర్నీ వెనక్కి పిలిపించుకుంటే సైనా పల్లెకొస్తాడని అనాడే అమ్మగారు అందరి సేవకుల్నీ పల్లెకు పిలిపించుకుంటే రానన్నవాడివి ఇయ్యాళ్ళ నీకేమయిందిరా?'

'ఆకరికి నాకు జీతం గూడా యియ్యకుంటె బడనుకో లేను'

'మరి వత్తావా?'

'వత్తానండీ' నే నిక్కన్నుంచి పైసలు వంపక పల్లెలో పెళ్ళాం పిల్ల ‹ ఎంత గోలపడుతున్నారో?'

'మరి నడువు నేనా రోడ్డుకాడ బండినుంచి వచ్చాను. బాబుగారు బంగ్ ~ మీ దుండగానే నీ ముల్లేమూటా సర్దుకుని రా' అని శాస్త్రి వెళ్ళిపోయాడు.

సుబ్బులు బంగళాలోనికి పోయి తన ముల్లేమూటా చూసుకుంటున్నాడు కాని, కాని మనసు మాత్రం రమణబాబు మీదనే పోతుంది.

'సిన్నప్పట్నుంచి బాబుగారి ఉప్పుదినుకుంటూ బతికి. కొన్ని నెలకిచ్చే జీతంకన్నా అప్పుడప్పుడిచ్చే బవుమానాలే యెక్కువయ్యేవి. అయ్యన్నీ లెక్కగట్టుకుంటే బాబుగారు సచ్చేదాకా పైసలియ్యకున్నా నేను సేవజెయ్యాలి. ఇయ్యాల బాబుగారి పరిత్తిది బాగలేక పైసల్లేక జీతం సరిగిత్తలేడని నే వెళ్ళిపొతె ఆ దేవుడు మెచ్చుతాడా?

ఇంకా ఈ నడుమ బాబుగారి పాణం గూడా మంచిగుంట లేదు. ఇళ్ళంతా జలగదూగుతుండని ఆయ్యమీద కినిసి పెళ్లాం బిడ్డలు దప్పుకని తమ బతుకులు తాము బాజాకుంటున్నారు; అ సుంటయ్యను ఇడిసి పోతే యెట్లా?

అని ఆలోచించుకుని తన మూట క్రిందపడేసి కూర్చున్నాడు.

కాని వాని మనసు ఒక నిర్ణయం మీద ఉండలేక పోయింది.

"ఆ అయ్య కిట్లనే సేవజేసుకుంటూ యున్నేండ్లుండు, యున్నేండ్లున్నా ఆ అయ్యకే ఖర్చులు కట్టమైతున్నయి. ఇగ నాకేమిత్తాడు. ఇయ్యకుంటే పెండ్లాం పిల్లలకేం పంపుడు? పైస అక్కట్ట హూతుందని ఇంటిది మాట మాటకు జెప్పిపంపుతుంది. యాడాదికి రెండు మట్లన్నా పల్లెకు వోవుడయితలేదు. ఈడ నౌకరీ జేసుకుంటుంటే నేనేం ముల్లెగట్టి పేరుకరాను. ఇప్పుడు సాత్రిగూడా రమ్మంటుండు, పోతే పల్లెల అమ్మగారి దగ్గెర మళ్ళా యేదన్నా కొలమిప్పత్తడు.' అని నిశ్చయించుకుని తన మూటతో అవతలికి నడిచాడు.

అంతదాకా బిగ్గరగా వినిపించిన నవ్వులూ మాటల పాటే ఇప్పుడు బంగళా మీది నుండి బాబుగారి దగ్గు వినిపించసాగింది. హృదయ విదారకంగా వెళ్ళిపోకు మని తన్నరిస్తున్నట్టుగా ఉందా దగ్గు. సుబ్బులు కాళ్లు తడబడ్డాయి.

ఇంతలోనే మెట్ల చప్పుడు కారులో రమణ బాబుతో పాటు వచ్చిన సుందరి గబగబా దిగివస్తుంది. ఆమె ముఖంలో అసహ్యం కోపం మిళితమై కనుపిస్తున్నాయి. ఏదో తిట్టుకుంటూ వచ్చి.

'అంతా కక్కుకున్నాడు వెళ్లు' అంది తీవ్రంగా.

'ఓరు' చేతిలో మూటను క్రింద పడేస్తూ అన్నాడు సుబ్బులు.

'ఇంకెవరూ ఆ రోగిష్టువాడే. వెళ్లు'

బాబుగారు రక్తం కక్కుకున్నాడా?'

'కక్కుకున్నాడా? అంటావేం నా బట్టలకు చిలికి పడితేనూ' అంటూ చీదరించుకో సాగింది.

"మరి నడుడాట్టరు దగ్గరికి దీస్కపోదము' అంటూ ఆమెను తొందర పెట్టాడు సుబ్బులు.

'ఛీ...చ ఆ రోగిష్టివాడిదగ్గరికి నేను మళ్ళీవస్తానా?' అంటూ ఆమె వెళ్ళిపోయింది.

సుబ్బులుకు కోపమాగింది కాదు.

'ఇదుపొద్దాక ఆ అయ్యనోట్లె నోరు వెట్టి పన్నదానివి తాగిందానివి ఇప్పుడు కక్కుండనంగనే ఊరుకుతున్నావే' అని తిడదా మనుకున్నాడు కాని.

'యేండ్లుగా బాబుగారి ఉప్పుదిన్న నేనో ఆ అయ్యకు సేవ జేత్తనుకున్న అటుంటి నేను ఇంకోళ్ళ సెట్లనుడు' అనుకుని గబగబా పైకి వెళ్ళాడు.

అక్కడంతా గందరగోళంగా ఉంది.

టేబులుపై ఖాళీసీసాలు పడిపోయిన గ్లాసులు ఒలికిపోయిన పానీయాలు వాసన వేస్తున్నాయి. దూరంగా రమణబాబు వాంతి చేసుకున్న రక్తం నల్లగా అప్పుడే గడ్డ కడుతుంది. సొమ్మసిల్లి పడిపోయిన రమణ బాబును ప్రక్కకే వేసి ఉన్న మంచం అందులో నలిగి ఉన్న బట్టలు వెక్కిరింపుగా చూస్తున్నాయి.

వెళ్లి రమణబాబును లేపి మంచంలో పడుకోబెట్టాడు. ఆయన స్పృహ తప్పి ఉన్నాడు. యెవరితోడు లేనిదే ఆస్పత్రి సంగతటుంచి క్రిందికి చేర్చడమే కష్టంగా ఉంది. యేంచేయడం? యెవరిని పిలవడం వానికేమీ పాలుపోలేదు, బయట హారను వినపడగానే టాక్సీ గుర్తుకొచ్చి పిలుచుకొన్నాడు. రెండు మూడు నిమిషాల్లోనే టాక్సీ రమణ బాబును తీసుకుని ఆస్పత్రికి బయలుదేరింది,

♦ ♦ ♦ ♦

అది ధర్మారావుగారి ఆస్పత్రి భవనం. అది రోగులను


# అమరజ్యోతి ఫేబ్రిక్స్

అమరజ్యోతి బిల్డింగ్ :: త. పె. నెం: 22,
కరూర్ (ఎస్. ఐ.)

*

అత్యుత్తమమైన చేనేత కాటన్ బెడ్ కవర్లు, హాఫ్ కంబ్ టవల్స్, నప్‌కిన్స్, టుర్కీ టవల్స్, టేబుల్ కవర్లు, పిల్లో మరియు కుషన్ కవర్లు, సీల్ సుకీర్, పలురకాలైన కిటికీ తెరలకు, మరియు గృహాలంకారణములకు కావలసినందు వాటినంతటనూ అత్యధికముగా.

ఉత్పత్తిదారులు - ఎగుమతిదారులు

కేబల్ : "అమరజోతి" : ఫోన్ : 451 (2) లైన్లు.

బొంబాయి బ్రాంచి:- బేంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్ (3వ ఫ్లోర్) షేక్ మెమన్ వీధి-బొంబాయి-2.

మద్రాస్ ఏజెంట్లు:-అమరజోతి ట్రేడర్స్, 99, గొడౌన్ వీధి-మదరాసు-1.

ఢిల్లీ బ్రాంచి:-గణేష్ బజార్, క్లాత్ మార్కెట్, ఢిల్లి-6.

పరీక్షించే సమయం కావడంవల్ల చాలా మంది ఉన్నారు. ఒక్కొక్కరే లోనికి వస్తుంటే ధర్మారావు పరీక్ష చేస్తున్నాడు. ఆయనకు ఎదురుగా నర్సు శారద అవి ఇవీ అందిస్తుంది.

ఇంతలోనే లోనుండొక నర్సు గాబరాగా వచ్చి 'ఆ పేషంటును మీరొకసారి చూసి పోవాలి డాక్టర్' అంది. డాక్టర్ శారదను వెంటబెట్టుకుని నడిచాడు.

శారద అప్పటికి నర్సుగా సంవత్సరంనుండి ఉంటుంది. వయసుమీద పడి ఉండడం వల్ల ధర్మారావుగారు యే పనికైనా, ఆమె సహాయం తీసుకుంటాడు. చక్కగా సేవలు చేస్తుందని ఆయన కామెపై విశ్వాసం. ఏదైనా సీరియస్ కేసులుంటే జాగ్రత్తగా చూసుకుంటుందని ఆమెనే నియమిస్తాడు.

మళ్ళీ రక్తం కక్కుకున్న రమణబాబును చూశాక ఆయనదే ఆలోచనతో బయటికి నడిచాడు. ఆయనవెంటే నడిచిన శారద 'యేం చెప్పరేం?' అంది.

'మళ్ళీ కడుపుబ్బుతున్నట్టుంది ఆయన బ్రతకడం కష్టం'

'అంతే నంటారా?'

'ఆయన యెక్సరే పోటో చూళ్ళేదా?'

'లేదు'

'లివర్ డ్యామేజ్ ఇప్పటికే రక్తం చాలా కోల్పోయాడు,'

'రక్తమిస్తే'

'తప్పకుండా ఇవ్వాల్సుంటుంది'

'అయితే ఆయన గ్రూపు రక్తం మన దగ్గరుండంటారా?'

'అదే ప్రయత్నించాలి' అంటూ డాక్టరు తనగదిలోకి నడిచాడు.

◆ ◆ ◆ ◆

మరునాటి కల్లా రమణ బాబు భార్యాబిడ్డలు ఆస్పత్రికి వచ్చారు, వారిని చూస్తూనే డాక్టరు నిరాశ వ్యక్తపరిచాడు. ఒక్కరూ రక్తం ఇచ్చేంత బలంగా లేరు. ఉన్నొక్క కూతురు రక్తమిస్తే తన భర్త ఒప్పుకోడని తన నిస్సహాయతను వ్యక్తపరిచింది. రెండు వేల రూపాయలిచ్చి డాక్టరు చేతులు పట్టుకుంది. కానీ రక్తమంటే మార్కెట్లో కూరగాయలు కాదు డబ్బుపడేస్తే ఎక్కడబడి అక్కడ దొరకడానికి అన్న సంగతి తెలిసిన డాక్టరు విచారంలో పడిపోయాడు.

అది గ్రహించిన సుబ్బులు 'అయ్యా బాబుగార్ని బతికిచ్చుటానికి నేనిత్తాను రౌతం సూడుండి' అని ముందుకొచ్చాడు. వాని స్వామి భక్తికంతా అచ్చెరువడిపోయారు. కాని ఫలితం లేకపోయింది. వాని రక్తం కలువలేదు.

అక్కడ రమణబాబు పరిస్థితి దిగజారి పోతుంది. తన కళ్ళముందే ఒక నిండుప్రాణం బలియైపోవడం నర్సు శారద చూడలేకపోయింది. 'నా రక్తం కూడా పరీక్ష చేయండి కలుస్తుందేమో' అంది. ధర్మారావు ఆశ్చర్యపడిపోయాడు. కుటుంబీకులే పట్టించుకోకుండా విడిచిన పేషంటుకు శారద రక్తమిస్తానంటుంది. ఆమె దయాగుణాన్ని త్యాగాన్ని చూసిన డాక్టరు కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

'ఆలస్యం చేయకండి డాక్టర్' అంది శారద మళ్ళీ, ఒక ప్రాణిని కాపాడాలన్న శారద తొందరలో ధర్మారావు పాలు పంచుకున్నాడు. పరీక్ష జరిగింది. రక్తం కలుస్తుందన్న విషయం అందరికీ తెలిసిపోయింది. శారద బలహీన పడిపోతుందేమో నని ఒక వైపు విచారము, ఒక ప్రాణి బ్రతుకుతాడని మరో వైపు సంతోషము రెండు కలిసి ధర్మారావు సుక్కిరి బిక్కిరి చేశాయి.

రక్తం వాంతి చూసి అసహ్యించుకుని వెళ్లిన సుందరిని, రక్తం ఉండే తండ్రిని బ్రతికించుకోలేని కూతురునూ చూసిన కళ్ళతో సుబ్బులు మొదటిసారిగా ముక్కూ మొగం యెరుగని ప్రాణిని కాపాడిన శారదను చూసి ఆశ్చర్యమూ ఆనందమూ పొందాడు.

శారదచేసిన ఆ త్యాగానికి వెల కట్టాలని ధర్మారావుకు లేదు. కాని ఉండి డబ్బిస్తాననగా తిరస్కరించడమెందుకని రమణబాబు కూతురిచ్చిన రెండు వేలను శారద కియ్యబోయాడు: కాని ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన సంతృప్తి నప్పటికే పొందిన శారద అందుకంగీకరించక హృదయపూర్వకమయిన స్వామి భక్తిని ప్రదర్శించిన సుబ్బులు కిప్పించింది. కాని ఆశ్చర్యానికి మేరలేదు.

రమణ బాబు జీత మిత్తలేడని ఆ అయ్యా కస్నాయంచేసి పోదామనుకున్నాను. కాని దేవుడు శారదమ్మ రూపంగా వచ్చి నాకు జీతమిచ్చిండు. దేవుడు నాకు జీతమిచ్చిండు అనుకున్నాడు మనసులోనే సుబ్బులు.

